క్లుప్తంగా

చలివేంద్రాలతో ఎంతో ఉపయోగం

సీఐ పవన్‌కుమార్‌రెడ్డి



చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న సీఐ

మొయినాబాద్‌రూరల్: వేసవిలో చలివేంద్రాలు ప్రజలకు ఎంతో దోహదపడతాయని మొయినాబాద్ సీఐ పవన్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. మండల పరిధిలోని హిమాయత్‌నగర్ చౌరస్తాలో విజయ్‌ఠాగూర్ గార్డెన్ ప్రొపరేటర్ సతీష్‌కుమార్ తన ఫంక్షన్ హాల్ ఎదుట కూల్ వాటర్‌తో చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ముఖ్యఅతిధిగా సీఐ పవన్‌కుమార్‌రెడ్డి పాల్గొని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. వేసవిలో దప్పిక తీర్చడం అభినందనీయమన్నారు. రోజు రోజుకు ఎండలు విపరీతంగా పెరగాయని చెప్పారు. ఎండల తాకిడికి ప్రజలకు చల్లటి మంచినీరు దప్పిక తీరుస్తాయన్నారు. చిలుకూరు బాలాజీకి వెళ్లే రహదారికి దగ్గరగా ఉండడంతో భక్తులకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. కార్యక్రమంలో విజయ్‌ఠాగూర్ మేనేజర్ రాకేశ్, యువకులు పాల్గొన్నారు.

క్రీడలతో ఉజ్వల భవిష్యత్

ఎంపీపీ మధుసూదన్‌రెడ్డి



టోర్నమెంట్‌ను ప్రారంభిస్తున్న ఎంపీపీ మధుసూదన్‌రెడ్డి

కొత్తూరు: క్రీడల్లో రాణిస్తే విద్యార్థులు, యువతకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని కొత్తూరు ఎంపీపీ మధుసూదన్‌రెడ్డి అన్నారు. మండలంలోని గూడూరు గ్రామంలో శుక్రవారం ఏర్పాటు చేసిన గూడూరు ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్‌ను ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. యువత, విద్యార్థులు విలువైన సమయాన్ని వృథా చేయకుండా తమకు ఆసక్తి ఉన్న క్రీడల్లో రాణించాలని కోరారు. క్రీడల్లో రాణిస్తే భవిష్యత్తులో పోలీసు, ఆర్మీతో పాటు పలు రంగాల్లో సులువుగా ఉద్యోగాలు సాధించే అవకాశం ఉందన్నారు. క్రీడలు ఆయా ప్రాంతాలకు చెందిన యువకుల మధ్య స్నేహభావం పెంపొందిస్తాయన్నారు. క్రీడాకారులు ప్రభుత్వం అందించే ప్రోత్సాహంతో రాష్ట్ర, జాతీయస్థాయి క్రీడల్లో రాణించాలని పిలుపునిచ్చారు. అనంతరం తన సొంత ఖర్చులతో క్రీడాకారులకు టీ షర్టులు అందజేశారు. కార్యక్రమంలో నాయకులు పద్మారావు, సత్తయ్య, రాజు, దయానంద్‌గుప్తా, రవినాయక్, మోడి దర్శన్, మల్లేశ్, నర్సింహ్మా, సిద్ధు, సదానంద్ పాల్గొన్నారు.

బీజేవైఎం మండల అధికార ప్రతినిధిగా శ్రీనివాస్‌రెడ్డి



షాబాద్: బీజేవైఎం మండల అధికార ప్రతినిధిగా శ్రీనివాస్ రెడ్డిని నియమించినట్లు షాబాద్ బీజేవైఎం అధ్యక్షుడు దాదె మహేశ్ తెలిపారు. శుక్రవారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేంద్రంలో నరేంద్రమోదీ నాయకత్వంలో సుస్థిరపాలన సాగుతోందని గుర్తు చేస్తూ, సంక్షేమ పథకాల గురించి వివరించారు. బీజేవైఎం నాయకులు ఇంటింటి వెళ్లి బీజేపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. బీజేవైఎం మండల అధికార ప్రతినిధిగా శ్రీనివాస్‌రెడ్డిని ఏకగ్రీవంగా ఎనుకున్నారు. శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ.. నాపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన జిల్లా అధ్యక్షుడు యాదిశ్, మండల అధ్యక్షుడు మహేశ్‌లకు కృతజ్ఞతలు తెలిపారు.

విద్యార్థులకు సన్మానం

బడంగ్‌పేట్: కార్పొరేషన్‌లోని బడంగ్‌పేట్ న్యూ మాస్టర్‌మైండ్ విద్యార్థులను యాజమాన్యం శుక్రవారం సన్మానించింది. రాష్ట్ర ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్ష ఫలితాల్లో అత్యంత ప్రతిభ కనపరిచి రాష్ట్ర స్థాయిలో ర్యాంకులు సాధించిన వారిని ప్రోత్సహించారు. ఎంపీసీ, బైపీసీ, సీఈసీ, ఎంఈసీ గ్రూపుల విద్యార్థులు 2, 3, 4, 8, 10 ర్యాంకులు సాధించారు. బడంగ్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ చిగురింత పారిజాత, కార్పొరేటర్ పెద్దబావి సుదర్శన్‌రెడ్డి ముఖ్యులుగా విచ్చేసి విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అధ్యాపకులు, యాజమాన్యం సమష్టి కృషి వల్లే ర్యాంకులు సాధించారన్నారు. విద్యార్థులు మరింత లక్ష్యంతో ముందుకు సాగి ఉన్నత శిఖరాలు అధిరోహించి దేశానికి కీర్తి తీసుకరావాలన్నారు. కార్యక్రమంలో విజ్ఞానదర్శిని సెక్రటరీ రమేశ్, కళాశాల చైర్మన్ డాక్టర్ జగన్మోహన్‌రావు, కార్యదర్శి రమావత్ పాండు, మేనేజ్‌మెంట్ సభ్యుడు ఎన్.నాగేంద్ర, లక్‌పతి, ప్రిన్సిపాల్ శ్రీనివాస్‌రెడ్డి, అధ్యాపకులు పాల్గొన్నారు.

కాసానిని గెలిపించండి

బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు అనంతరెడ్డి



మొయినాబాద్: వెంకటాపూర్‌లో ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు

మొయినాబాద్: పార్లమెంట్ ఎన్నికల్లో బలహీన వర్గాల నేత, చేవెళ్ల బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్‌ను గెలిపించాలని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కొంపల్లి అనంతరెడ్డి కోరారు. మండలంలోని వెంకటాపూర్, శ్రీరాంనగర్, సురంగల్ చిలుకూరు గ్రామాల్లో శుక్రవారం బీఆర్ఎస్ నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేసీఆర్ హయాంలోనే ప్రజలందరికీ సంక్షేమ పథకాలు అందాయని.. రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఐదు నెలలు అవుతున్నా ఆరు గ్యారంటీలను అమలు చేయలేదని విమర్శించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షుడు జయవంత్, ప్రధాన కార్యదర్శి నర్సింహ్మాగౌడ్, నా యకులు శంకర్, రాంచందర్, రాజు పాల్గొన్నారు.

హ్యాట్రిక్ విజయం ఖాయం

షాబాద్: చేవెళ్ల లోక్‌సభ బీఆర్ఎస్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ విజయం ఖాయమని ఆ పార్టీ జెడ్పీటీసీ అవినాశ్‌రెడ్డి, చేవెళ్ల పార్లమెంట్ ఎన్నికల ఇన్‌చార్జి రాంబాబు పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని అప్పారెడ్డిగూడ, మన్‌మర్రి, బోడంపహాడ్ గ్రామాల్లో ఇంటింటికి తిరిగి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో చేవెళ్ల ఎంతో అభివృద్ధి చెందిందని అన్నారు. చేవెళ్ల గడ్డపై బీఆర్ఎస్ హ్యాట్రిక్ విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. అన్ని వర్గాల సంక్షేమం బీఆర్ఎస్‌తోనే సాధ్యమని, బీఆర్ఎస్ చేపట్టిన అభివృద్ధి, సంక్షేమంపై కరపత్రాలను పంపిణీ చేశారు. కారు గుర్తుకు ఓటు వేసి కాసానిని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్లు నర్సింగ్‌రావు, శ్రీనివాస్‌గౌడ్, నాయకులు శ్రీనివాస్‌గౌడ్, యాదిరెడ్డి, రాంచంద్రారెడ్డి, కృష్ణారెడ్డి, నర్సింహులుగౌడ్, శ్రీనివాస్ రెడ్డి, తదితరులున్నారు.

కాంగ్రెస్ పాలనలో అన్ని కష్టాలే..

మొయినాబాద్‌రూరల్: కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ప్రజలందరికీ కష్టాలు మొదలయాయని మండల బీఆర్ఎస్ నాయకుడు, సర్దార్ నగర్ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ కుమ్మరి రాము అన్నారు. మండల పరిధిలోని ఎన్కెపల్లి, జీవన్‌గూడ గ్రామాల్లో బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ తరఫున ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చేవెళ్ల ఎంపీగా కాసాని జ్ఞానేశ్వర్‌ను అధిక మెజార్టీతో గెలిపించుకుందామన్నారు. కాంగ్రెస్, బీజేపీ రైతు వ్యతిరేక పార్టీలకు ఓటుతో తగిన బుద్ధి చెప్పాలని సూచించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌కు ఓటు వేసి మోసపోవద్దు

బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు విష్ణువర్ధన్‌రెడ్డి



పార్టీలో చేరిన నాయకులతో విష్ణువర్ధన్‌రెడ్డి

షాద్‌నగర్: కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి ప్రజలు మోసపోవద్దని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పాలమూరు విష్ణువర్ధన్‌రెడ్డి సూచించారు. ప్రచారంలో భాగంగా శుక్రవారం ఫరూఖ్‌నగర్ మండలంలోని వెల్‌జర్ల, వెంకన్నగూడ, కొండన్నగూడ, బుచ్చిగూడ, కమ్మదనం, గంట్లవెల్లి, మధురాపూర్ గ్రామాల్లో బీజేపీ నాయకులు ఆయన ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా విష్ణువర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ.. నిరుపేదలను ఆదుకునేందుకు ప్రధాని మోదీ అనేక అభివృద్ధి, సంక్షేమ పథకాలను చేపట్టారని అన్నారు. దేశ ఆర్థిక వ్యవస్థకు బలమైన పునాదులు వేశారని అన్నారు.పాలమూరు ఎంపీ అభ్యర్థి డీకే అరుణను భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం వెలిజర్లలో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల నాయకులు బీజేపీలో చేరారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు వెంకటేశ్ యాదవ్, నరేందర్, యాదగిరిచారి, ప్రశాంత్, రవిగౌడ్, వాసుగౌడ్, సిద్ధు, అఖిల్ పాల్గొన్నారు.

అరుణమ్మను గెలిపించండి

కొందుర్గు: బీజేపీ అభ్యర్థి అరుణమ్మను మహబూబ్ నగర్ ఎంపీగా గెలిపించాలని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు కమ్మరి భూపాలచారి కోరారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా జిల్లేడ్ చౌదరిగూడ మండలం పెద్ద ఎల్కిచర్లలో ఉపాధిహామీ పనులు చేస్తున్న కూలీలను కలిసి బీజేపీ పథకాలను వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పేదలకు ఉచిత బియ్యం, ఉపాధి కూలీలకు పని కల్పిస్తున్నది కేంద్రంలోని బీజేపీయేనని గుర్తు చేశారు. మరోసారి కమలం పువ్వు గుర్తుకు ఓటువేసి బీజేపీని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు మనోహర్ రెడ్డి, శ్రీశైలం. భీంరాజ్, రామకృష్ణారెడ్డి, వెంకటేశ్, నర్సింలు, శివ, అంతయ్య పాల్గొన్నారు.

బీజేపీతోనే దేశ అభివృద్ధి సాధ్యం

షాబాద్: పదేళ్ల పాలనలో దేశాన్ని బీజేపీ ప్రభుత్వం అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిందని బీజేవైఎం స్వచ్ఛ భారత్ సెల్ రాష్ట్ర కన్వీనర్ రాము, బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి శ్రీధర్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోని నరెడ్లగూడ, కుమ్మరిగూడ, కుర్వగూడ గ్రామాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...కేంద్రంలో రానున్నది మోదీ ప్రభుత్వమేనని, కమలం గుర్తుకు ఓటేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బీజేవైఎం మండల అధ్యక్షులు దాదె మహేష్, నాయకులు మల్లేష్, నవీన్, శేఖర్, నరేష్, రాజేష్, నరేష్ తదితరులున్నారు.



కార్యకర్తలతో మాట్లాడుతున్న నాయకులు

నేడు షాబాద్‌లో రంజిత్‌రెడ్డి కార్నర్ సమావేశం

షాబాద్: నేడు షాబాద్‌లో రంజిత్‌రెడ్డి కార్నర్ సమావేశం నిర్వహించనున్నట్లు పీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మధుసూదన్‌రెడ్డి, పీసీసీ రాష్ట్ర కార్యదర్శులు సురేందర్‌రెడ్డి, రాంరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మండల కేంద్రంలో శనివారం ఉదయం అంబేడ్కర్ చౌరస్తాలో ఎంపీ అభ్యర్థి రంజిత్‌రెడ్డి రోడ్ షో, కార్నర్ సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు. మండలంలోని అన్ని గ్రామాల పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరుకావాలని కోరారు. ప్రతి ఒక్కరూ గ్రామాల్లో రంజిత్‌రెడ్డికి మద్దతుగా ఇంటింటి ఎన్నికల ప్రచారం నిర్వహించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చంద్రశేఖర్, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్లు చెన్నయ్య, నర్సింహులు, సహకార సంఘం వైస్ చైర్మన్ మల్లేశ్, ఎంపీటీసీలే చెన్నయ్య, అశోక్, మల్లేశ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు రవీందర్, వెంకట్ రెడ్డి, శ్రీరాంరెడ్డి, రాఘవేందర్, మహేందర్‌గౌడ్, కృష్ణారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, మాణిక్యంగౌడ్, సర్పంచ్‌లు జనార్దన్‌రెడ్డి, ఖాజామీయా పటేల్, బుచ్చయ్య, కృష్ణ, తదితరులున్నారు.

పాలమూరు ఎంపీగా శ్రీనివాస్‌రెడ్డి గెలుపు ఖాయం



షాద్‌నగర్: ప్రచారంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్, నాయకులు

కొందుర్గు: మహబూబ్‌నగర్ ఎంపీగా మన్నె శ్రీనివాస్‌రెడ్డి గెలుపు ఖాయమని షాద్‌నగర్ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ ఎన్నికల ఇన్‌చార్జి బాల్‌రాజ్ అన్నారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. రాష్ట్రంలో 8 నుంచి 12 ఎంపీ స్థానాలను బీఆర్ఎస్ గెలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కేసీఆర్ ప్రచారంపై 48 గంటల పాటు నిషేధం విధించడం బాధాకరమన్నారు. కాంగ్రెస్, బీజేపీ చీకటి ఒప్పందాలు చేసుకున్నాయని విమర్శించారు. ఢిల్లీకి వెళ్లిన సమయంలో రేవంత్‌రెడ్డి కేజ్రీవాల్ అరెస్టు అక్రమం అంటారు. తెలంగాణలో కవిత అరెస్టు సరైందంటారు. అక్కడ ఒక న్యాయం, ఇక్కడ ఒక న్యాయమా అని ప్రశ్నించారు. 2028లో తిరిగి కేసీఆర్ ముఖ్యమంత్రి కావడం ఖాయమని జోస్యం చెప్పారు. సమావేశంలో బీఆర్ఎస్ మండల కమిటీ అధ్యక్షుడు శ్రీధర్‌రెడ్డి, వైస్ ఎంపీపీ రాజేశ్‌పటేల్, నాయకులు రామకృష్ణ, మానయ్య, సుందర్‌రెడ్డి నర్సింలు, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

ఆరు గ్యారంటీల అమలులో విఫలం

షాద్‌నగర్: ఆరు గ్యారంటీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని మాజీ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ విమర్శించారు. శుక్రవారం పట్టణంలోని వివిధ వార్డుల్లో బీఆర్ఎస్ నేతలు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా అంజయ్య యాదవ్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీల్లో ఉచిత బస్సు ప్రయాణం తప్ప ఏ ఒక్క హామీని నెరవేర్చలేదన్నారు. బీఆర్ఎస్ పాలనలో రాష్ట్రం అంతా సుభిక్షంగా ఉండేదని, కాంగ్రెస్ హయాంలో ఎక్కడ చూసినా కరువు తాండవిస్తోందని ఆరోపించారు. మహబూబ్‌నగర్ పార్లమెంట్ అభ్యర్థి శ్రీనివాస్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ నరేందర్, వైస్ చైర్మన్ ఎంఎస్ నట్‌రాజన్, శ్రీనివాస్‌గౌడ్, ఈశ్వర్ రాజు, జీటీ శ్రీనివాస్, నందీశ్వర్, వెంకట్‌రాంరెడ్డి, యుగేంధర్, శేఖర్, శంకర్ శ్రీశైలం, యాదవాచారి, నర్సింహ్మా, రవియాదవ్, మహమూద్, రాఘవేందర్, సుధీర్, వెంకటేష్, రాజశేఖర్ పాల్గొన్నారు.



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న బాల్‌రాజ్

కాంగ్రెస్ గెలుపుతోనే అభివృద్ధి

ఎమ్మెల్యే శంకర్



షాద్‌నగర్: ప్రచారంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే శంకర్

షాద్‌నగర్: కాంగ్రెస్ పార్టీ గెలుపు అభివృద్ధికి మలుపని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం ఫరూఖ్‌నగర్ మండలంలోని నాగులపల్లి, రాసుమల్లగూడ గ్రామాల్లో ఆ పార్టీ నాయకులు ఇంటింటి ప్రచారారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... రాష్ట్రంలో, దేశంలో బీజేపీకి వ్యతిరేక పవనాలు వీస్తున్నాయని అన్నారు. ఓట్ల కోసం కులాలు, మతాలు, ప్రాంతాల మధ్య చిచ్చుపెట్టే ఆ పార్టీని ప్రజలు నమ్మడం లేదని చెప్పారు. ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై వివిధ పార్టీలకు చెందిన నాయకులు కాంగ్రెస్‌లో చేరుతున్నారని అన్నారు. ఎంపీ అభ్యర్థి వంశీచంద్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని అన్నారు. కార్యక్రమాల్లో మండల పార్టీ అధ్యక్షుడు శ్రీకాంత్‌రెడ్డి, బాబర్‌ఖాన్, రఘు, ఎంపీపీ ఖాజాఇద్రీస్, శ్యాంసుందర్‌రెడ్డి, బాల్‌రాజ్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే దేశాభివృద్ధి

షాబాద్: కాంగ్రెస్ పార్టీతోనే దేశాభివృద్ధి సాధ్యమవుతుందని పీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎలుగంటి మధుసూదన్‌రెడ్డి, పీసీసీ రాష్ట్ర కార్యదర్శులు పీసరి సురేందర్‌రెడ్డి, రాంరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని మద్దూరు, మద్దూరు తండాల్లో కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల ఎంపీ అభ్యర్థి గడ్డం రంజిత్‌రెడ్డికి మద్దతుగా ఇంటింటికి తిరిగి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు చంద్రశేఖర్, మాజీ సర్పంచ్ నరేందర్‌రెడ్డి, సహకార సంఘం మాజీ డైరెక్టర్ రాంరెడ్డి ఎంపీటీసీలు చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

అన్ని వర్గాలకు న్యాయం

మొయినాబాద్‌రూరల్: కాంగ్రెస్ పార్టీతోనే అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందని పార్టీ మండల అధ్యక్షుడు మాణయ్య, ఉపాధ్యక్షుడు మర్రి రవీందర్‌రెడ్డిలు కోరారు. శుక్రవారం కనకమామిడి గ్రామంలో నాయకులు, కార్యకర్తలు కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. చేవెళ్ల ఎంపీ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డిని గెలిపించాలని కోరారు. చేవెళ్ల గడ్డంపై కాంగ్రెస్ జెండా ఎగరవేసేందుకు నాయకులు, కార్యకర్తలు సమష్టిగా పని చేద్దామన్నారు. కార్యక్రమంలో మర్రి రవీందర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ ఎం.ఎస్.రత్నం, గూడూరు లక్ష్మీ శ్రీనివాస్, పీఏసీఎస్ డైరెక్టర్ రాఘవరెడ్డి, బాలకృష్ణారెడ్డి, అరవింద్ పాల్గొన్నారు.

ఇంటింటి ప్రచారం

కొందుర్గు: మండల కేంద్రంలో శుక్రవారం కాంగ్రెస్ నాయకులు మహబూబ్‌నగర్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి వంశీచంద్‌రెడ్డికి మద్దతుగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కొత్తూర్ మాజీ జెడ్పీటీసీ శ్యామ్‌సుందర్ రెడ్డి హాజరై మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ హయాంలోనే పేదలకు పక్కా గృహాలు, భూమిలేని వారికి వ్యవసాయ భూములు ఇచ్చిందని గుర్తు చేశారు. కార్యక్రమంలో నాయకులు పెంటయ్య, మానయ్య, ప్రసాద్, పాపయ్య, నరేందర్, జంగయ్య, మహేందర్, పాల్గొన్నారు.

మెజార్టీ సీట్ల సాధనే లక్ష్యం

చేవెళ్ల: కాంగ్రెస్ పార్టీ మెజార్టీ సీట్లు సాధించి కేంద్రంలో కూడా ప్రభుత్వం ఏర్పాటు చేయబోతుందని నియోజకవర్గం ఇన్‌చార్జి పామెన భీంభరత్ అన్నారు. శంకర్‌పల్లి మున్సిపల్ పరిధిలోని బుల్కాపూర్, చిన్న శంకర్‌పల్లిల్లో శుక్రవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పార్లమెంట్ ఎన్నికల ఇన్‌చార్జి జోత్స్నరెడ్డి, స్థానిక నాయకులతో కలిసి ఇంటింటికి తిరిగి కాంగ్రెస్‌పార్టీని గెలిపించాలని కోరారు.

చేవెళ్లలో..

మండలంలోని ఇబ్రహీంపల్లి, ఖానాపూర్, నాంచేరి, ఇంద్రారెడ్డినగర్, కిష్టాపూర్ గ్రామాల్లో శుక్రవారం మండల కాంగ్రెస్ నాయకులు ప్రచారం నిర్వహించారు. ఆయా గ్రామాల్లో ప్రజలను కలిసి ఆరు గ్యారంటీలు అమలు కావాలంటే కాంగ్రెస్ పార్టీని గెలిపించుకోవాలన్నారు. రంజిత్‌రెడ్డికి ఓటు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో చేవెళ్ల మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆగిరెడ్డి, డీపీఆర్, ప్రతాప్‌రెడ్డి ఉన్నారు.



బుల్కాపూర్‌లో ప్రచారం చేస్తున్న భీంభరత్, జ్యోత్స్నరెడ్డి నాయకులు

కాంగ్రెస్‌లో పలువురి చేరిక

షాద్‌నగర్: మండల పరిధిలోని ఆయా గ్రామాలకు చెందిన బీఆర్ఎస్ నేతలు, మాజీ సర్పంచులు శుక్రవారం కాంగ్రెస్‌పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. మండంలోని దేవునిపల్లి, రాయికల్, అన్నారం, చింతగూడ, గ్రామాలకు చెందిన మాజీ సర్పంచులు, బీఆర్ఎస్ నేతలు చేగూరి రాఘవేందర్‌గౌడ్, రాములుగౌడ్, ఆశన్నగౌడ్, ఆనంద్, మాజీ మార్కెట్ కమిటీ డైరక్టర్ బాలునాయక్‌లు తమ అనుచరగణంతో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరికి ఎమ్మెల్యే శంకర్, మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్‌రెడ్డిలు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

నందిగామలో..

నందిగామ పరిధిలోని రంగాపూర్ బీఆర్ఎస్ నాయకులు పెద్ద ఎత్తున ఎమ్మెల్యే శంకర్ ఆధ్వర్యంలో శుక్రవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. షాద్‌నగర్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గ్రామ తాజా మాజీ సర్పంచ్ రమేశ్‌గౌడ్, మాజీ ఉప సర్పంచ్ చంద్రశేఖర్, మాజీ వార్డు సభ్యులు శ్రీనివాస్, శేఖర్, రవి, మల్లేశ్, రమేశ్, యాదయ్య, రామకృష్ణలతో పాటు సుమారు 20 మంది బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు.

వీధి కుక్కలు కరిచేస్తున్నాయ్!

- ఆందోళనలో బాలాపూర్ వాసులు
- నాలుగు నెలల్లో 500లకు పైగా కేసుల నమోదు
- కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు చేసినా ఫలితం లేదు



మీర్‌పేట: రోజురోజుకు కుక్క కాటు దాడులు పెరగడంతో పాటు బాధితుల సంఖ్య కూడా పెరుగుతున్నాయి. బాలాపూర్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో వీధికుక్కలు చిన్నారులు, వృద్ధులపై తమ ప్రతాపాన్ని చూపిస్తున్నాయి. మీర్‌పేట కార్పొరేషన్‌తో పాటు బడంగ్‌పేట, జల్‌పల్లి ప్రాంతాల్లోనూ వీధికుక్కలు రెచ్చిపోతున్నాయి. దీంతో రోజుకు కనీసం 10 మంది వరకు యాంటీ రేబీస్ వ్యాక్సిన్ కోసం ఆసుపత్రికి క్యూ కడుతున్నట్లు బాలాపూర్ పట్టణ ఆసుపత్రి సిబ్బంది తెలిపారు.

పెరిగిన బాధితులు

బాలాపూర్ మండల పరిధిలో గత నాలుగు నెలల్లో 521 కుక్క కాటు కేసులు నమోదయ్యాయి. జనవరిలో అత్యధికంగా 188, ఫిబ్రవరిలో 103, మార్చిలో 109, ఏప్రిల్‌లో 121 మంది కుక్కకాటు గురయ్యారు. ఈ సంఖ్య వైద్యసిబ్బందికి, అధికారులకు ఆందోళన కలిగిస్తోంది. రోజురోజుకు బాధితులు పెరిగిపోతున్నారని, ఆసుపత్రికి వచ్చే వారికి నాలుగు దశల్లో యాంటీ రేబీస్ వ్యాక్సిన్‌తో పాటు టీటీ కూడా ఇస్తున్నామని ఆసుపత్రి సిబ్బంది వివరిస్తున్నారు. అధిక రక్తస్రావం అయిన వారిని నారాయణగూడ ఫీవర్ ఆసుపత్రికి తరలిస్తున్నామని వైద్యులు చెబుతున్నారు.

బీజేపీ ఘన విజయం సాధిస్తుంది

మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం



కార్నర్ మీటింగ్‌లో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం

షాబాద్: పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ ఘన విజయం సాధిస్తోందని చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం ధీమా వ్యక్తం చేశారు. శుక్రవారం రాత్రి మండల కేంద్రంలో కార్నర్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ ఘన విజయం సాధిస్తోందని చెప్పారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పాలనలో దేశానికి, రాష్ట్రానికి ఒరిగిందేమి లేదన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో చేవెళ్ల గడ్డపై కాషాయ జెండాలను ఎగురవేస్తామన్నారు. కేంద్రంలో మళ్లీ బీజేపీ అధికారంలోకి రావడం ఖాయమని అన్నారు. పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున గ్రామాల్లో కేంద్రంలోని నరేంద్రమోడీ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను విస్తృతంగా ప్రచారం చేయాలని సూచించారు. షాబాద్ మండలం చందనవెళ్లి, హైతాబాద్ గ్రామాల పరిధిలోని రైతుల నుంచి భూములు తక్కువ ధరకు కొనుగోలు చేసి అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం పెద్దలు రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసి సొమ్ము గడించారని ఘాటుగా విమర్శించారు. సీతారాంపూర్ గ్రామ పరిధిలోని అసైన్డ్ భూములు, దేవాలయ భూములు కంపెనీల పేరుతో అప్పటి ప్రభుత్వం ప్రైవేట్ రియల్ ఎస్టేట్ వ్యాపారులకు కట్టబెట్టిందని కేంద్రంలో మళ్లీ బీజేపీ అధికారంలోకి వస్తే దేవాలయ భూములను తిరిగి దేవాదాయ శాఖకు అప్పగించే బాధ్యత బీజేపీ ప్రభుత్వం తీసుకుంటుందని స్పష్టం చేశారు. జిల్లా అధికార ప్రతినిధి శ్రీధర్‌రెడ్డి, బీజేవైఎం స్వచ్ భారత్ సెల్ రాష్ట్ర కన్వీనర్ రాములు మాట్లాడుతూ... గ్రామాల్లోని నాయకులు, కార్యకర్తలు నరేంద్రమోడీ సూచించిన మార్గంలో ముందుకు సాగాలన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కిరణ్, బీజేవైఎం జిల్లా అధికార ప్రతినిధిగా కూతురు మహేందర్, నారాయణ, రాఘవేందర్, జనార్ధన్‌రెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి, తదితరులున్నారు.